

సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

# బీజేపీ హయాంలో అభివృద్ధే లేదు

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

వికారాబాద్, ఏప్రిల్ 20 : దేశంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ హయాంలో పదేండ్ల నుంచి ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి కులానికి, మతానికి ప్రమాదం ఉందన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని గుర్తు చేశారు. గత పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారో తెలుపాలని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్‌రెడ్డి, వికారాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి యాదవరెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగూరావు నామాజీ

# రేవంత్.. పాలమూరు-రంగారెడ్డిపై పార్లమెంటులో ప్రశ్నించారా..?

కొడంగల్, ఏప్రిల్ 20: ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి ఏనాడూ.. పార్లమెంటులో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ హోదాపై మాట్లాడిన దాఖలాలు లేవని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగూరావు నామాజీ ఆరోపించారు. శనివారం కొడంగల్ విచ్చేసిన ఆయన స్థానిక బీజేపీ నాయకులు పున్నంచంద్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి మర్చిపోయారన్నారు. గ్యారెంటీలను అమలు చేసే సత్తాలేక ప్రజలను మోసం చేసే దిశగా బీజేపీపై ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎంపీగా ఉండి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై ఎందుకు ప్రశ్నించలేదని, కొడంగల్ ప్రజలపై అప్పుడు ఎందుకు అభిమానం పుట్టుకు రాలేదని సూటిగా ప్రశ్నించారు. బీజేపీ నాయకురాలిగా ఉన్న డీకే అరుణ ఎత్తిపోతలపై పార్లమెంటులోఎలా మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో ఎవరికి ఓటు అడిగే హక్కు ఉందో ప్రజలే నిర్ణయిచేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వికారాబాద్, కృష్ణా రైల్వేలైన్ 2023 సెప్టెంబర్ 8 నాడే ఫైనల్ లోకేషన్ సర్వేకు రూ.2.196కోట్లకు టెండర్లు పిలిచారన్నారు. 122 కిలోమీటర్ల దూరం వరకు ఈ పనులకు రేవంత్‌రెడ్డి సీఎం కాకముందే బీజేపీ శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ చేసింది చెప్పుకోవడానికి ఏమీలేక, బీజేపీపై ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- మళ్లీ మోసం చేసేందుకు వస్తున్న నాయకులను నిలదీయండి
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, ఏప్రిల్ 20 : బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సూచించారు. శనివారం నియోజకవర్గంలోని కోస్గి మున్సిపల్ కేంద్రంలో స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో విఫలమైందన్నారు. ప్రజలు, రైతులను మోసం చేసేందుకు పార్లమెంటు ఎన్నికలను అడ్డు పెట్టుకొని బూటకపు గ్యారెంటీలతో మళ్లీ ప్రజల్లోకి వస్తున్న కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.

**పత్తాలేని పథకాలు**

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయారని, రైతుబంధు రూ.15వేలు అందిస్తామని నేటి వరకు ఏ ఒక్కరికీ అమలు చేయలేదని మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రూ.10వేలు కూడా అందించలేదన్నారు. రైతు బీమా ఊసే లేదన్నారు. పంట అమ్ముకోవడానికి రైతులకు ఎలాంటి భరోసా కల్పించడం లేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం పత్తాలేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో కరువు ఛాయలు అలుముకొన్నాయని, తాగు, సాగు నీరు, విద్యుత్ తదితర సమస్యలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలు, రైతులకు ఎలాంటి కష్టాలు ఉండేవి కావన్నారు. కరెంటు, తాగు, సాగునీటి కష్టాలను మరిచిపోయారన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పాత రోజులతో కన్నీటి పర్యంతం అవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఇలాంటి దుర్భర పరిస్థితి నెలకొంటే, వచ్చే ఐదేండ్లలో ఎలాంటి కష్టాలను అనుభవించాల్సి ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజలు ఈసడించుకొంటున్నారని, ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు మళ్లిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి జనం ఇటువైపు చూస్తున్నారని పేర్కొన్నారు.

**బీఆర్ఎస్‌కే మద్దతు ఇద్దాం**

ఈ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే పూర్తి మద్దతు ఇద్దామని మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కోరారు. పాలమూరు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకొస్తున్నారని తెలిపారు. కేంద్రంలో తెలంగాణ వాణిని వినిపించాలంటే బీఆర్ఎస్ నాయకులకే సత్తా ఉందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజా సంక్షేమంపై చిత్త శుద్ధి లేదన్నారు. అధికారం కోసం బూటకపు హామీలను ఇస్తున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దని తెలిపారు. గతంలో చేసిన తప్పు చేయకుండా ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని.. అప్పుడే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడంతో పాటు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దక్కించుకునే అవకాశం ఉంటుందన్నారు. గత పదేండ్లు బీజేపీ పాలనను ప్రజలు చూశారని, ఆ పార్టీతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ నారాయణపేట జిల్లా మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణతో పాటు బీఆర్ఎస్ నాయకులు జనార్దన్‌రెడ్డి, బందెప్ప, చాంద్‌పాషా, ఉసేనప్ప, సాయిలు, నిరంజన్‌రెడ్డి, మోహన్‌గౌడ్, చైతన్యాగౌడ్, బుగ్గప్ప, వెంకట్‌రాములు, రుద్రప్ప, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేందర్‌గౌడ్

# మూసీని ప్రక్షాళన చేయాలి

వికారాబాద్, ఏప్రిల్ 20 : మూసీ నది మురుగు ప్రవాహంతో దుర్వాసన వెదజల్లుతుందని దీనిని ప్రక్షాళన చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ గౌడ్ తెలిపారు. శనివారం ఈ విషయమై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవాబుపేట మండల పరిధిలోని చించల్‌పేట, అక్నాపూర్, అత్తాపూర్, గొల్లగూడ గ్రామాల మీదుగా ప్రవహిస్తున్న మూసీ నది మొత్తం మురుగు నీటితో, దుర్వాసన వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.



రిజిస్టర్‌ను పరిశీస్తున్న తహసీల్దార్

# ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

బషీరాబాద్, ఏప్రిల్ 20 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేయాలని తహసీల్దార్ వెంకటేశ్ తెలిపారు. మండల పరిధిలోని మైల్వార్, నవాంద్గి బార్డర్ చెక్ పోస్టులను ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చెక్ పోస్టుల్లో వాహనాల నమోదు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. చెక్ పోస్టు సిబ్బందితో మాట్లాడుతూ.. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది, ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతకు ముందు మంతన్‌గౌడ్, మంతన్‌గౌడ్ తండా పంచాయతీలను సందర్శించి పారిశుధ్యం, తాగునీరు. వీధిలైట్లు, ఉపాధి నర్సరీలపై కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

పూడూరు, ఏప్రిల్ 20 : మండల పరిధిలోని మన్నెగూడలో శనివారం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ పెంటయ్య ఆర్థిక సాయంతో ప్రారంభించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.60వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆనందం, సురేందర్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రితిక్‌రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, అజీం పటేల్, మధు, శ్రీనివాస్ గుప్తా, శంకర్, అనంతరాములు, సత్తార్, ఆర్గనైజర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

ధారూరు, ఏప్రిల్ 20: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం ధారూరు మండలంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి పాత పింఛన్లు కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, కొత్త ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిందన్నారు. రెండు లక్షలు రుణ మాఫీ చేస్తామని ఒక్క పైసా కూడా చేయలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, నాయకులు రాజునాయక్, వడ్ల నందు, రమేశ్, శ్రీనివాస్, రాంచంద్రయ్య, నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టాలి

పరిగి, ఏప్రిల్ 20 : పాఠశాలకు విడుదలైన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంఈవో హరిశ్చంద్ర సూచించారు. శనివారం పరిగి మండలం బసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంఈవో మాట్లాడుతూ.. పాఠశాలకు కేటాయించిన నిధులతో అత్యవసరమైన పనులు ముందుగా చేపట్టాలని చెప్పారు. ఈ మేరకు విద్యుద్దీకరణ పనులు ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు సాయితేజ, రిషికలను ఎంఈవో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ తులసి, మాజీ సర్పంచ్ సూరప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఈవో హరిశ్చంద్ర

# వంద రోజుల్లోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన కాంగ్రెస్

**బీఆర్ఎస్‌లో 500 మంది చేరిక**



ఎంపీపీ అరవిందరావు, మున్సిపల్ చైర్మన్ అశోక్‌ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ కార్యకర్తలు

పరిగి, ఏప్రిల్ 20 : అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని పరిగి ఎంపీపీ కరణం అరవిందరావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పరిగిలో బీఎస్పీ పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి విజయ్ ఆర్యన్‌ల ఆధ్వర్యంలో సుమారు 500 మంది బీఎస్పీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎంపీపీ అరవిందరావు, మున్సిపల్ చైర్మన్ అశోక్‌లు పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో వాటిని అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందన్నారు. తాము బీఆర్ఎస్‌ను కాదనుకొని కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పదేండ్ల కిందటి పరిస్థితి మరోసారి పునరావృతమవుతుందని, ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. కనీసం తాగునీరు సైతం సక్రమంగా అందించలేని కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీకి ఉందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పాలన కొనసాగిందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలకు ఓటమి తప్పదన్నారు. బీఎస్పీ నాయకులు ఆనంద్, విజయ్ ఆర్యన్‌లు మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Shadnagar కి చెందిన Mangali Ramesh S/o M. Ramulu, aged 54 years, Occ: Business, R/o H.No. 5-143/2/G, Bhagathsingh Colony, Keshampet road, Shadnagar, Ranga Reddy Dist., - **Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house plot in Sy.No.466 extent 300 Sq.Yards, situated within the limits of Farooqnagar Village & Mandal, Shadngar Municipality, Ranga Reddy Dist. **Bounded by:** **East:** Nagulapally BT Road, **West:** Sy.No.466, **North:** Plot of M. Ramesh, **South:** Plot of Habeeba Begum and remaining open plot.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**PUBLIC NOTICE**

The public in general hereby informed that a suit in **OS No. 1558 of 2022** filed by my client Sri. **B.V. Satish** against Sri. **Pulipati Raj Kumar**, Sri. **Pulipati Ravi Kumar**, Sri. **Pulipati Praveen Kumar** and Sri. **P. Ramaswamy** for specific performance with alternative reliefs and injunction in respect of the land admeasuring Ac. 21-39 guntas, admeasuring Ac. 0-34 guntas covered by Sy.No. 42 and Ac. 1-03 guntas covered by survey No. 53 and Ac. 0-31 guntas covered by Sy.No. 54 and Ac. 12-28 guntas covered by Sy.No. 55 and Ac. 1-24 gutnas covered by Sy.No. 67 situated at **Bachiguda Village, Farooq nagar Mandal, Ranga Reddy District.** The Hon'ble Court was pleased to pass an interim orders restraining the respondents/ defendants from transferring, alienating or encumbering the petition schedule property to third parties till disposal of the suit vide its order dated 16-02-2024 in I.A.No. 42/2023 in OS No. 1558/ 2022 on the file of Hon'ble XI Addl. District & Sessions Judge Therefore, it is informed the general public not to deal with above properties in any manner with Sri. Pulipati Raj Kumar, Sri. Pulipati Ravi Kumar, Sri. Pulipati Praveen Kumar and Sri. P. Ramaswamy. If any agreements entered with them by any third parties in respect of above properties that shall be treated as invalid and not binding on my client and my client will be constrained to take appropriate legal action against them holding sole responsible for the consequences thereof.

**VELDANDA RAM REDDY**
**ADVOCATE**
Flat No. 504, Plot No. 84, Sai Harsha Arcade, Defence Colony, Bairamalguda, Karmanghat, Hyderabad-500079. Ph: 98480 37804

# సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలి

**వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ**



మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ

వికారాబాద్, ఏప్రిల్ 20 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, నోడల్ అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంట్ టీం తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నిబంధన మేర కు పార్లమెంటు ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం కావాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా విడుదల అనంతరం మే 13న పోలింగ్ ఉంటుందన్నారు. సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పనులు ప్రారంభించాలి



చెరువుముందలితండాలో పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈవో హబీబ్ అహ్మద్

కులకచర్ల, ఏప్రిల్ 20 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వెంటనే ప్రారంభించాలని కులకచర్ల ఎంఈవో హబీబ్ అహ్మద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చెరువు ముందలి తండా(ఎ) పాఠశాలతో పాటు పలు పాఠశాలలను పరిశీలించి ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలకు మంజూరైన నిధులతో పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెండ్లికి సాయం


కులకచర్ల, ఏప్రిల్ 20 : మండల పరిధిలోని పటేల్‌చెరువుతండా గ్రామ మాజీ సర్పంచ్ శాంతీతులసీరామ్ ఆడబిడ్డ వివాహానికి సరుకులు అందజేశారు. పటేల్‌చెరువుతండా పంచాయతీ పరిధిలోని పోటి గడ్డతండాకు చెందిన విస్లావత్ గోమ్లీబాయి హన్మంతు కుమార్తె లావణ్య వివాహానికి మాజీ సర్పంచ్ క్వింటాల్ సన్నబియ్యం, 15కిలోల మంచినూనె అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మి, రాము, శ్రీనునాయక్, తావుర్యానాయక్, మాణిక్‌పవార్, చందర్, గోపాల్, రాజు, హరిశ్చంద్ర, మోహన్, గోపాల్, వెంకట్, సంతోశ్, వెంకట్, రాజు, పాండు, విఠల్, తండావాసులు పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న మాజీ సర్పంచ్ శాంతీతులసీరామ్

**సీఈఐఆర్ యాప్ సహాయంతో..**

# మొబైల్ గుర్తింపు




బాధితులకు ఫోన్‌లను అప్పగిస్తున్న ఎస్సై అన్వేశ్‌రెడ్డి

కులకచర్ల, ఏప్రిల్ 20 : సీఈఐఆర్ యాప్ సహాయంతో చోరీకి గురైన రెండు మొబైల్ ఫోన్‌లను గుర్తించినట్లు కులకచర్ల ఎస్సై అన్వేశ్‌రెడ్డి తెలిపారు. కులకచర్ల మండల పరిధిలో రెండు నెలల క్రితం బోయిని వెంకట్, బోయిని శ్రీనులకు చెందిన సెల్‌ఫోన్‌లు చోరీకి గురయ్యాయి. సీఈఐఆర్ యాప్ సహాయంతో గుర్తించినట్లు తెలిపారు. ఫోన్‌లను స్వాదీనం చేసుకొని బాధితులకు అప్పగించామన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

దోమ, ఏప్రిల్ 20 : మండల కేంద్రానికి చెందిన కొసనం అనుసూజ అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మణికంఠ, లింగయ్య, నర్సింహులు, సుభాస్, హరీశ్, రవీందర్‌రెడ్డి, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**రూ.5వేలు అందజేత**

మర్పల్లి, ఏప్రిల్ 20 : మండలంలోని కల్‌ఖోడా గ్రామంలో దోరెటి అడివమ్మ శనివారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి ఆమె అంత్యక్రియలకు రూ.5వేలు పంపారు. ఈ నగదును స్థానిక మాజీ సర్పంచ్ రాచన్న గ్రామస్తులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

# మత రాజకీయాలకు ఆజ్యం పోస్తున్న బీజేపీ

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

తాండూరు రూరల్, ఏప్రిల్ 20 : బీజేపీ మత రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి విమర్శించారు. శనివారం తాండూరు మండలంలోని నారాయణపూర్, గోనూర్, వీర్‌శెట్టిపల్లి, చెన్‌గేష్‌పూర్, ఎల్మకన్నె, ఓగిపూర్, చంద్రవంచ, చిట్టిఘనాపూర్, బెల్కటూర్, పర్వతాపూర్, చింతామణిపట్టణం, చెంగోల్, గౌతాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామ మందిర నిర్మాణం పేరుతో ఓట్లు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాని వంటి పారిశ్రామిక వేత్తల కోసం బీజేపీ పని చేస్తున్నదన్నారు. బీజేపీ కలబొల్లి మాటలకు మోసపోవద్దని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, రాజు, శ్రీశైలంగౌడ్, రాజుగౌడ్, ఉత్తమ్‌చందర్ ముదిరాజ్, నాగప్ప, జనర్ధాన్‌రెడ్డి, రాములు, హర్షపటేల్, నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.



అస్ఫక్‌ను సన్మానిస్తున్న ఆజం ఖాన్

# అష్ఫక్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

పెద్దేముల్, ఏప్రిల్ 20 : సివిల్స్ పరీక్షలో 770వ ర్యాంకు సాధించిన మండలంలోని గొట్లపల్లికి చెందిన మహ్మద్ అష్ఫక్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మండల ఎండీ ఆజం ఖాన్ అన్నారు. సివిల్స్‌లో ర్యాంకు సాధించిన అస్ఫక్‌ను శనివారం తన నివాసంలో ఆజంఖాన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అస్ఫక్ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు. కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షులు రఫీక్, అఫ్రోజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రియాజ్, సభ్యులు జహీర్‌ఖాన్, ముక్రం ఖాన్, సల్మాన్ ఖాన్, ఖదీర్ పటేల్, జైనోద్దీన్, ఎండీ రహీం, ముక్రం ఖాన్, హాజీబాబా, ఎక్బాల్, మక్సూద్, మహ్మద్ జాఫర్, గోరేపటేల్, ఇర్ఫాన్, ఆసిఫ్, ఇస్మాయిల్, ముస్తఫా, మస్తాన్ పటేల్, జమీర్, అలీబాబా, షోను, అఫ్రోజ్, పర్వేజ్, ఖాజా, మన్సూర్, బషీర్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

కులకచర్ల, ఏప్రిల్ 20 : కులకచర్ల పంచాయతీలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ మురళీధర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం కులకచర్లలో మినీ ట్యాంకులు, నల్లాలు మరమ్మతులు చేయించి నీటిని సక్రమంగా అందించేందుకు చర్యలు తీసుకున్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899

NT-311829

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.